


# విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
- సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం
- జ్యోతిబా పూలె స్పూర్తితో మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు
- కుల వివక్ష నిర్మూలనతో నవ సమాజ నిర్మాణం సాధ్యం
- మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్






**ఖమ్మం నవభూమిబ్యూరో, ఏప్రిల్ 11:** చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలకు కూడా పూలే స్ఫూర్తిగా నిలిచారని అదనపు కలెక్టర్ తెలిపారు. రిజర్వేషన్లకు ప్రాతిపదిక వేసింది కూడా పూలే అని అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిబా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరం అయ్యేందుకు మన వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విద్య అందరికీ అందాలని పూలే దంపతులు కృషి చేశారని, బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యావంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. మహిళల విద్యకు జ్యోతిబా పూలె ప్రత్యేక కృషి చేశారని, ఆయన భార్యకు ఉన్నతమైన స్థానం కల్పిస్తూ ఆ రోజుల్లోనే సమానత్వం చూపించారని, భర్త ఆశయాలకు జీవితాంతం కృషి చేస్తూ మహిళలను విద్యావంతులు తయారుచేయడంలో సావిత్రిబాయి పూలే నిమగ్నమయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు. జ్యోతిబా పూలె స్పూర్తితో మెరుగైన విద్య అందించేందుకు జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకున్నామని, విద్య కరికులంలో మార్పులు రావాలని దేశంలోని మహనీయుల జీవిత చరిత్ర వివరాలను చేర్చాలని అదనపు కలెక్టర్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వివిధ సంఘ నాయకులు మాట్లాడారు. అంతకుముందు అదనపు కలెక్టర్, శ్రీ శ్రీ సర్కిల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి. జ్యోతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఓబిసి జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, బీఎస్పీ పార్టీ జిల్లా ఇంచార్జీ అయితగాని శ్రీనివాస్ గౌడ్, జాతీయ బిసి సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమాచార్యులు, దాసరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, దొడ్డి కొమురయ్య సినీ నిర్మాణ కమిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ రెహ్మాన్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి కె.రోశయ్య యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్సూర్ యాదవ్, ఎంబీసీ రాష్ట్ర కో కన్వీనర్, దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు షేక్ షకీన, తెలంగాణ యాదవ సంఘం అధ్యక్షులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఉద్యోగులు, సాంస్కృతిక సారధి కళాకారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## దందాలకు అడ్డ - టేకులపల్లిగడ్డ





# నవభూమి

## జిల్లా అనుబంధం

12 ఏప్రిల్,2025 శనివారం పేజీలు:11

www.epaper.navabhoomi.in

# ధరణి బంగాళాఖాతంలో దొరకు ఫాంహౌస్‌లో విశ్రాంతి

- బిఆర్ఎస్ గత పాలనపై మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు:మణుగూరు పర్యటన



**మణుగూరు ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మణుగూరు డిగ్రీ కళాశాలలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తదితరులు. ఇందిరమ్మ ప్రభుత్వంలో మూడు నెలల్లో నిబంధనలను పూర్తి చేసుకొని శిల్పారామంలో భూ భారత చట్టాన్ని అంబేద్కర్ జయంతి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకి అంకితం చేస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన మొదటి వారంలోనే ప్రగతి భవన్ ను జ్యోతి పూలే భవనంగా మార్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదే అని, రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను వీలైనంత త్వరగా సరి చేస్తూ ధరణి ప్రక్షాళన చేస్తూ ధరణి బంగాళాఖాతంలో వేసి, భూ భారతి చట్టాన్ని రూపొందించారని, పేదవాడు సంపాదించుకున్న సర్వ





అధికారాలు ఇస్తూ భూ భారతి చట్టం చరిత్రలో నిలుస్తుందని, గత పది సంవత్సరాల్లో ఇబ్బందులు పడ్డ ప్రజలను చూసి భూ భారతి ని రూపొందించామని అన్నారు. భూ భారతిలో గజం భూమికి కూడా భద్రత కల్పించే అవకాశం ఉంది. గత పాలనలో దొరలు 8 లక్షల 19వేల కోట్ల రూపాయలతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దొరలు ఫామ్ హౌస్ లో రెస్ట్ తీసుకుంటున్నారని పొంగులేటి విమర్శించారు. కాంగ్రెస్ పాలన 15 నెలలు అప్పులు ఊబిలో కూరుకుపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి ఒక్కొక్కటి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నారు. కాళేశ్వరం కట్టామని ఆనాటి దొరలు సొంత డబ్బా కొట్టుకున్నారు. కాళేశ్వరం గత ప్రభుత్వం ఉండగానే కూలిపోయింది. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి కాళేశ్వరంలో నీళ్లు లేకపోయినా వర్షాకాలంలో ఒక కోటి 53 లక్షల టన్నులు ధాన్యాన్ని తెలంగాణ రైతుల పండించారని, కాళేశ్వరం లేకపోయినా దేశంలో ఏ రాష్ట్రంలో పండించనంత అత్యధిక ధాన్యాన్ని తెలంగాణ రైతాంగం పండించినందుకు సంతోషంగా ఉందని, తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఆరు గ్యారంటీల హామీలు ఇచ్చాం, ఆరు గ్యారెంటీలో కొన్ని గ్యారెంటీలు ఇప్పటికే అమలు చేశాం, ఒకటి అర మిగిలి ఉన్నది వాస్తవం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఉన్న క్రమంలో ఆలస్యం అవుతున్నది నిజం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు గాడిన పెడుతున్న క్రమంలో కేంద్రం ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు కుతంత్రులు పన్నిన ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదవాడికి అందిస్తుందని. ఎన్నో ఏళ్ల నుంచి పినపాక శాసనసభ్యుల చిరకాల స్వప్నం పులుసు వంతు ప్రాజెక్టును అతి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. మణుగూరు, రామానుజవరం పగిడేరు రోడ్డులో హై లెవెల్ బ్రిడ్జి కి కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు శంకుస్థాపన, అలాగే పగిడేరు గొల్ల కొత్తూరు వద్ద రూ.కోటి 92 లక్షల అంచనా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు పినపాకలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి గదులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, సిపిఐ రాష్ట్ర నాయకులు అయోధ్య, మండల అధ్యక్షుడు నవీన, టౌన్ అధ్యక్షులు శివపురం, అశ్వాపురం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన ఆశా వర్కర్‌పై దాడి

### భద్రాచలం ఏఎస్పీకి పిర్యాదు చేసిన బాధితురాలు

### నిందితుల వలన ప్రాణ హాని ఉందంటూ మీడియాని ఆశ్రయించిన మహిళ



**భద్రాచలం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో అమానుష ఘటన చోటు చేసుకుంది. సత్యనారాయణపురం పి. హెచ్. సి లో ఆశా వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న గిరిజన మహిళపై చర్ల మండల కేంద్రంలో మెడికల్ షాపు నిర్వహిస్తున్న పంధా రమేష్ లైంగిక వేధింపులు, భౌతిక దాడులకు పాలపడ్డ సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. వేధింపులు తాళలేక రమేష్ భార్య, అత్తకి బాధితురాలు పిర్యాదు చెయ్యడంతో కోపోద్రేకుడైన రమేష్ తన వారికి ఎందుకు చెప్పావు అంటూ హాస్పిటల్ లో డ్యూటీలో ఉన్న ఆశా వర్కర్ పై దుర్భాసలాడుతు భౌతిక ధాడి చెయ్యడం తీవ్ర సంచలనంగా మారింది. ఐతే భాధితులు మండల కేంద్రమైన చర్ల పి ఎస్ లో పిర్యాదు చేసినప్పటికి చర్యలు తీసుకోకపోవడంతో శుక్రవారం భద్రాచలం ఎ ఎస్ పి కి పిర్యాదు చేయదంతోపాటు నింధితుల వలన ప్రాణ హాని ఉందంటూ భాధిత మహిళ మీడియా కి వెళ్ళడించారు.

## దీన జనోద్ధారకుడు మహాత్మ జ్యోతిరావు పూలే



**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 11 :** దీన జనోద్ధారకుడు మహాత్మా జ్యోతిరావు పూలే198 జయంతి వేడుకలను సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సృజన సాహితీ సమాఖ్య నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, బొల్లేపల్లి మధుసూదన్ రాజులు మాట్లాడుతూ ఆనాటి సామాజిక పరిస్థితుల్లో సాంఘిక విలువేతకు గురైన దళిత సామాజిక వర్గానికి, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. అంటరానితనంపై ఒంటరి పోరాటం ప్రారంభించారన్నారు. అప్పటి సామాజిక పరిస్థితులకు ఎదురీదారన్నారు. విద్య యొక్క ఆవశ్యకతను గుర్తించిన ఆయన భార్యతో కలిసి చదువు పట్ల నిమ్నవర్గాల్లో ఆసక్తి పెంచారన్నారు.అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు పూలే దంపతులు వారి జీవితాలను అంకితం చేశారన్నారు .ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి కొరకు విద్యాయాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. వితంతువుల సంక్షేమం కొరకు ప్రత్యేక గృహాన్ని ఏర్పాటు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అటువంటి త్యాగధనులను స్మరించుకోవటం మనం అదృష్టంగా భావించాలన్నారు. ముందుగా పాఠశాల విద్యార్థిని విద్యార్ధులతో పాటు కార్యక్రమ నిర్వాహకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలొ పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు,నరుకుళ్ళ సత్యనారాయణ, విద్యార్ధులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు పూలమాలవేసి నివాళులర్పించిన గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి

**వీపనగండ్ల ఏప్రిల్ 12 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనిచేస్తున్న కూలీలతో కలిసి వీపనగండ్ల గ్రామ పంచాయతి కార్యదర్శి రమేష్ రెడ్డి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డల రాముడు మరియు ప్రధాన కార్యదర్శి దయ్యాపు రాజు కోశాధికారి మీసాల గంగులు సహాయ కార్యదర్శి మీసాల రాజశేఖర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు,మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయునికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

# దందాలకు అడ్డ - టేకులపల్లి గడ్డ

- హైదరాబాదుకు పోటీ పడుతున్న టేకులపల్లి
- సమాజానికి సవాల్ విసురుతున్న దందాలు
- రాజకీయం కేంద్రంగా పడగలు విప్పుతున్న విశృంఖలత్వం
- రేపు డ్రగ్స్, గంజాయి దందాలపై సమగ్ర వార్తా విశ్లేషణ

**ధర్మపురి శ్రీనివాసాచారి / టేకులపల్లి ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండలం పలు దందాలకు అడ్డాగా మారింది. జరుగుతున్న విశృంఖలత్వాన్ని పౌర సమాజం చేష్టలుడికి చూస్తోంది. దందాలు అడ్డు అదుపు లేకుండా ఆకాశాన్ని అంటుతున్నాయి. అడిగేది ఎవరో, ఆపేది ఎవరో తెలియని దయనీయ స్థితి. ఒక రకంగా చెప్పాలంటే హైదరాబాదుకు పోటీ పడుతోందని మండల వాసులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో విచ్చలవిడిగా సాగుతున్న మాఫియాలను, దందాలను పరిశీలిస్తే గనక అవి ఎంత ప్రమాద స్థాయికి వెళ్ళాయో, సమాజానికి వాటి వల్ల ఎంతటి అనర్ధాలు జరగనున్నాయో కళ్ళ ముందు కనిపిస్తాయి. డ్రగ్స్, గంజాయి దందా జంకు బొంకు లేకుండా విచ్చలవిడిగా సాగుతున్నది. విద్యార్ధులు, యువకులు వాటికి బానిసలుగా మారి జీవితాలు కోల్పోతున్నారు. నిర్జీవంగా మారుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. అదేవిధంగా పేకాట స్థావరాలు అనేకంగా వెలిశాయి. ఇందులో యువకులు సహా అన్ని వర్గాలకు చెందిన వారు తమ హస్త లాఘవాన్ని ప్రదర్శిస్తున్నారు. అదేవిధంగా వన్ రూపాయ కాయిన్ పందెం ఆటలు జోరు పెంచాయి. బెట్టింగ్ దందా అంతర్గతంగా తన ప్రతాపాన్ని చూపుతోంది. ఆయా సీజన్లో జరిగే క్రికెట్ మ్యాచ్లు, ఐపీఎల్ బెట్టింగ్ సహా ఇతరత్రా బెట్టింగులు చాప కింద నీరుల ప్రవహిస్తున్నాయి. ఇకపోతే ఇసుక దందా ఆకాశమే హద్దుగా ట్రాక్టర్లు పరుగులు పెడుతున్నాయి. సంబంధిత అన్ని శాఖల అధికారులు దీనిపైన నిఘా పెడుతున్నప్పటికీ ఎక్కడా కూడా బ్రేకులు పడిన దాఖలాలు కాగడాబెట్టి వెతికిన కనిపించడం లేదు. బెల్టు షాపులు మద్యం ప్రియులకు సమయంతో పని లేకుండా రాత్రనక పగలనక తమ సేవలను నిజాయితీగా అందిస్తున్నాయి. ఏటీఎం (ఎనీ టైం మందు) కేంద్రాలుగా వెలిశాయి. ఇకపోతే భూ కబ్జాల దందా. ఇంటి ప్లాట్లను అమ్మాలన్న కొనాలన్న, అదేవిధంగా వ్యవసాయ భూములు కొనుగోలు చేయాలనుకున్న లేదా అమ్మకాలు చేయాలన్న వెంటనే అక్కడ భూ కబ్జారాయుళ్లు ప్రత్యక్షమవుతారు. ఇకపోతే ఫైనల్ గా గ్యాంగ్ వార్. ప్రస్తుతం ఈ గ్యాంగ్ వార్ టేకులపల్లి వాసులను వణికిస్తోంది. ఇన్ని రకాల దందాలు, మాఫియాలు మనకు కేవలం హైదరాబాదు, ముంబాయి వంటి మహానగరాల్లో మాత్రమే కనిపిస్తుంటాయి. ఇప్పుడు పైన పేర్కొన్న మాఫియాలు దందాలు మనకు టేకులపల్లిలో అడ్డాగా మారాయి. ఈ దందాలన్నింటికీ రాజకీయం మూల విరాట్టుగా నిలిచింది. అయితే ఈ వార్తలో మనం కేవలం ఏ ఏ దందాలు పురులు విప్పి నాట్యమాడుతున్నాయో, వాటి పేర్లను మాత్రమే తెలుసుకున్నాం. రేపటి నుంచి ఒక్కొక్క దందా, మాఫియా గురించి సీరియల్ గా ప్రతిరోజు నవభూమి అందించనుంది. రేపు డ్రగ్స్, గంజాయిల గురించి వివరంగా విశ్లేషణ చేసుకుందాం.




# నిరంతరాయ శ్రమతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జీవితంలో యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి
- యవ్వనంలో అందుబాటులో ఉన్న శక్తిని సద్వినియోగం చేసుకోవాలి
- బొమ్మ విద్యాసంస్థల్లో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్








**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 11 :** నిరంతరాయ శ్రమతో జీవితంలో మనం నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక బొమ్మ విద్యా సంస్థల్లో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ యువతకు తమ లక్ష్యంపై స్పష్టత అవసరమని అన్నారు. చిన్నతనం నుంచి ఇతరుల గైడెన్స్ తో మనం ఈ స్థాయికి వచ్చామని, ప్రస్తుతం మనకు ఏం కావాలి, మనం ఏం సాధించాలి అనే ప్రశ్న వేసుకుని ఆ దిశగా ప్రయాణం ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. యువత జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, చిన్న, చిన్న సాధనలకు సంతృప్తి చెందవద్దని, శాస్త్రవేత్త అయితే ఇస్రోలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఐటీ రంగంలో ఎదగాలి అనుకుంటే గొప్ప కంపెనీల సీఈఓ స్థాయికి చేరుకోవాలనీ, ఐఏఎస్, ఐపిఎస్, ఉన్నతమైన స్పెషలిస్ట్ వైద్యులు, మరో నలుగురికి ఉపాధి కల్పించేలా పెద్ద పరిశ్రమ ఏర్పాటు వంటి లక్ష్యాలను పెట్టుకోవాలని అన్నారు. యవ్వనంలో మనకు సంపూర్ణ శక్తి ఉంటుందని, వీటిని సంపూర్ణంగా వినియోగించుకుని గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. జీవితంలో శ్రమ లేకుండా మనకు ఏదీ రాదని, ధైర్యం దృఢ సంకల్పంతో పాటు శ్రమ కలిస్తేనే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఒకే రోజు ఏది సాధించలేమని, ప్రతి రోజు నిరంతరాయంగా కృషి చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు. యువత కాంపౌండింగ్ కాన్సెప్ట్ పై అవగాహన పెంచుకోవాలని, ప్రతి రోజు కొంత అదనపు శ్రమ మనం నిరంతరాయంగా పెడితే అద్భుత ఫలితాలు వస్తాయని అన్నారు. మనందరికీ 35 నుంచి 40 సంవత్సరాల వరకు మాత్రమే పని చేసే అవకాశం ఉంటుందని, దీనిని సరిగ్గా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మనం చేసే పని శాశ్వతంగా ఉండి పోతుందని, అదే మనకు గుర్తింపు తీసుకొని వస్తుందని అన్నారు. మనం గొప్ప స్థాయి చేరుకున్న తర్వాత మరో 10 మందికి సహాయం చేయాలని, మన గ్రామాన్ని, ఊర్లను అభివృద్ధి చేసేందుకు మరింత తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇస్రో మాజీ సీనియర్ శాస్త్రవేత్త డా. గంజి వెంకట నారాయణ ను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ విద్యాసంస్థల చైర్మన్ బొమ్మ రాజేశ్వర రావు, వైస్ చైర్మన్ బొమ్మ సత్య ప్రసాద్, ఇస్రో మాజీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ గంజి వెంకట నారాయణ, సైకాలజిస్ట్ డాక్టర్ అశోక్ పరికిపండ్ల, బొమ్మ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిక్షం, బొమ్మ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయ్ భాస్కర్, బొమ్మ అకడమిక్ డీన్ ప్రొఫెసర్ కిరణ్ జ్యోతి, బొమ్మ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రంజిత్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# 15న ముక్తార్ పాషా స్మారక స్థూపావిష్కరణ



**గుండాల ఏప్రిల్ 11 నవభూమి:** ఏప్రిల్ 15న మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో జరుగు ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి, టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు కామ్రేడ్ ఎస్కే ముక్తార్ పాషన్న స్మారక స్తూపావిష్కరణకు కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ (ఎం యల్) న్యూడెమోక్రసి మండల కార్యదర్శి అరెం నరేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం గుండాల మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. కామ్రేడ్ పాషన్న నిజాయితీగా పేదప్రజల పక్షపాతిగా కార్మికుల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడారని అన్నారు. కామ్రేడ్ పాషన్న 24 సెప్టెంబర్ 2020న అమరత్వం పొందారని అన్నారు. కామ్రేడ్ పాషన్న స్మారకార్థం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో కార్మికులు, ప్రజల సహకారాలతో 55 అడుగుల ఎత్తున స్మారక స్థూపాన్ని నిర్మించుకొని ఏప్రిల్ 15న ఆవిష్కరణ చేయడం జరుగు తున్నందున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమెక్రసీ నాయకులు యాసారపు వెంకన్న, పర్శిక రవి, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణన్న, మనాల ఉపెందర్, బానోత్ లాలు, వజ్జ యర్రయ్య, ఈసం సుధాకర్, దుగ్గి శేఖర్ పాల్గొన్నారు

# పిల్లలు వేసవిలో నోటు పుస్తకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి





**కొత్తగూడెం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** పిల్లలు వేసవికాలంలో అభ్యసనకు దూరం కాకుండా ఉండడానికి వారికి నోటు పుస్తకాలను అందిస్తున్నామని, ఈ నోటు పుస్తకాలను సమర్థవంతంగా వినియోగింప చేసేటట్లు ఉపాధ్యాయులు ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ తెలిపారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో ఐటిసి వారి సహకారంతో జిల్లాలోని 3,4,5 తరగతుల పిల్లలకు ఒక్కొక్కరికి రెండు నోటు పుస్తకాలను అందజేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 3,4,5 తరగతులకు చెందిన 17,509 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు నోట్ పుస్తకాలు చొప్పు మొత్తం 35018 నోట్ పుస్తకాలను పిల్లలకు అందించనున్నామని, వీటిని ఎలా వినియోగించాలో పిల్లలకు వారి తల్లిదండ్రులకు తెలియజేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ అన్నారు. కొత్తగూడెం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హనుమాన్ బస్తి, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలను అందించడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐటిసి నుండి సి.ఎస్.ఆర్. అధికారి చెంగలరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజశేఖర్, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పటిష్టమైన ప్రణాళికతో అభివృద్ధి సాధించాలి

■ కలెక్టర్ జితేష్ వి పాటిల్










**కొత్తగూడెం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి పటిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకొని జిల్లాను విద్యాపరంగా ముందు స్థాయిలో నిలపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో జరిగిన వార్షిక సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో విద్యాపరంగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టామని వాటి ఫలితంగా మంచి ఫలితాలు వస్తున్నాయని, ఇదే స్ఫూర్తితో ఈ సంవత్సరం జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూ వచ్చే విద్యా సంవత్సరానికి పటిష్టమైన ప్రణాళికలు రచించుకుని నాణ్యమైన విద్యను పిల్లలకు అందించడానికి కృషి చేయాలని సూచించారు. జిల్లాలో విత్తనాల సేకరణపై విద్యార్థినీ విద్యార్థులకు పోటీలను నిర్వహించనున్నామని దీనిలో భాగంగా కాంప్లెక్స్ స్థాయిలో ఎక్కువ విత్తనాలు సేకరించిన పాఠశాలకు 1000, మండల స్థాయిలో ఎక్కువ విత్తనాలు సేకరించిన పాఠశాలకు 5000, జిల్లా స్థాయిలో ఎక్కువ విత్తనాలు సేకరించిన పాఠశాలకు 50000 నగదు ప్రోత్సాహకాలు అందించనున్నామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులు వేసవికాలంలో అభ్యసనకు దూరం కాకుండా ఉండటానికి ఐటీసీ వారు ఇచ్చిన నోట్ పుస్తకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా మన జిల్లాలో చేపట్టిన బాలమేళా విజయవంతంగా నిర్వహించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ వచ్చే విద్యా సంవత్సరం కూడా వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్లి నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజు శేఖర్, జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎస్. మాధవరావు, సమగ్ర శిక్ష ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాస్, జిల్లాలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే వేడుకలు




**కొత్తగూడెం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అన్యాయాన్ని ఎదిరించిన ధీరుడు, సమానత్వానికి మార్గదర్శి. ఆయన సమాజంలో ఉన్న అసమానతలను ప్రశ్నించి, శ్రమజీవుల హక్కులకు పోరాడారని, విద్యను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తేవాలనే మహత్తర సంకల్పంతో తొలి బాలికా పాఠశాలను స్థాపించిన సంస్కర్త. ఆయన సతీమణి సావిత్రిబాయిని తొలి టీచరుగా తయారుచేసిన ఘనత ఆయనదే. ఇటువంటి మహనీయుల జయంతిని చేసుకోవటం వారి అదృష్టం అని తెలిపి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు జే. గోపికృష్ణ, జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, జాయింట్ సెక్రెటరీ కాసాని రమేష్, కార్యవర్గ సభ్యులు అడపాల పార్వతి, ఉప్పు అరుణ్, కే. చిన్ని కృష్ణ మాలోత్ ప్రసాద్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి



**జన్నారం, నవభూమి:-** మహాత్మ జ్యోతి బాపులే 198వ జయంతి పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలోమండల కేంద్రంలోని శుక్రవారం అంబేద్కర్ భవన్లో మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అంబేద్కర్ వాదులుమరియు బీసీ కుల సంఘాల నాయకులు హాజరయ్యారు. మహాత్మ జ్యోతిబాపూలే సంఘసంస్కర్తగా, అనగారిన పేద బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడానికి చదివే ఏకైక ఆయుధమని జ్ఞానం ఒక్కటే భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేయగలరని ఎన్నో కష్టనష్టాలకు వచ్చి, భారతదేశంలో తరతరాలుగా వేల్లానుకుపోయిన సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి కంకణం కట్టుకొని నిరక్షరాస్యురాలైన తన భార్యకు చదువు నేర్పించిన గొప్ప మానవతావాది మహాత్మ జ్యోతిబాపూలే. పాల్గొన్న ప్రతి నాయకుడు మాట్లాడుతూ పూలే సేవలను కొనియాడం జరిగింది. కార్యక్రమంలో సిటీమల భరత్ కుమార్ అంబేద్కర్ సంఘ మండల అధ్యక్షులు, బోర్లకుంట ప్రభుదాసు అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు, మామిడిపల్లి ఇందయ్య అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, గడ్డం శ్రీనివాస్ దళిత సేన జిల్లా అధ్యక్షులు, కోడూరు చంద్రయ్య బీసీ కులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, కర్ని అక్క పెల్లి నరసింహులు బీసీ కులాల కరీంనగర్ జిల్లా జోన్ కన్వీనర్, ముత్యం సతీష్ బీసీ సంఘాల నాయకుడు, దుమాల రమేష్ , దాముక కరుణాకర్ మాల మహానాడు మండల అధ్యక్షులు, కొండుకూరి ప్రభుదాస్ తాళ్లపల్లి రాజేశ్వర్ అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షులు, సాయిని ప్రసాద్ నేత నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కోడి సృజన్ సమతా సైనిక దళ్ జిల్లా ఉపాధ్యక్షులు, సులువ జనార్ధన్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి,పాల్గొని మహాత్మ జ్యోతిబాపూలే గారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది

## ఎర్రుపాలెం సెక్షన్‌లో విద్యుత్ శాఖ అభివృద్ధి పనులు






**ఎర్రుపాలెం, నవభూమి ఏప్రియల్ 11 :** ఎర్రుపాలెం సెక్షన్ పరిధిలోని కొత్తపాలెం గ్రామనందు లోవోల్టేజ్ సమస్యలను అధిగమించేందుకు నూతనంగా 25 కెవి విద్యుత్ ట్రాన్స్ఫారాన్ని వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. అదే విధంగా కొత్తపాలెం గ్రామంలో రైతులకు విద్యుత్ వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేస్తూ పొలంబాట కార్యక్రమంనిర్వహించారు. మీనవోలు గ్రామంలో విద్యుత్ స్తంభాలు దగ్గరగా లేక విద్యుత్ సౌకర్యం అందని పేద కుటుంబాల గృహాలకు చేరువలో ఏర్పాటుచేసిన నూతన విద్యుత్ స్తంభాలను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించారు. కొత్తపాలెం గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో మధిర ఏడీఈ ఎం. అనురాధ,ఏఈ జి. అనుష,విద్యుత్ శాఖ సిబ్బంది పుల్లయ్య, నారాయణ రెడ్డి, వెంకట్ లతో పాటు గ్రామస్తులు పాండురంగారావు, తిరుమలరావు,రామకృష్ణ పాల్గొన్నారు. మీనవోలు గ్రామంలో జరిగిన కార్యక్రమాలలో విద్యుత్ శాఖ అధికారులతో పాటు గ్రామ మాజీ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ,జానీ పాషా,సందీప్ రెడ్డి, జమలయ్య తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో గాంధీ కాలనీలో మహాత్మ పూలే జయంతి



**కొత్తగూడెం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం పిఎం విశ్వకర్మ జిల్లా కోఆర్డినేటర్, బిజెపి జిల్లా నాయకులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మహాత్మ జ్యోతిరావు పూలేచిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆధునిక భారతదేశ చరిత్రలో సామాజిక పరివర్తన ఉద్యమాలకు బలమైన పునాది వేసిన గొప్ప వ్యక్తులలో జ్యోతిరావు పూలే అన్నది జగమెరిగిన సత్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు కొదమ సింహం పాండురంగ చార్యులు, అసెంబ్లీ కన్వీనర్ టీ. నరేంద్రబాబు, బైరి నిర్మలా, మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, గొడుగు శ్రీధర్ యాదవ్, జతంగి కృష్ణ, గూగు లోత్ శీను, రాజేష్ నాయక్, మోహన్ రావు గౌడ్, పెర బోయిన నరసింహ ముదిరాజ్, మీసాల దుర్గారావు, బలగం శ్రీధర్, మహిళ పట్టణ అధ్యక్షులు విజయ, రమాదేవి, కూరపాటి రామారావు, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు, పోతిరెడ్డి

# ఘనంగా పోతిరెడ్డి జన్మదిన వేడుకలు



**బూర్గంపాడు ఏప్రిల్ 11 నవభూమి:** బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి పరిచయం అవసరంలేని సుపరిచితుడు, తన చిరునవ్వుతో ప్రజల మనసును గెలుచుకున్న మంచి నాయకుడు. పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడు. ఎమ్మెల్యే తన నివాసంలో మిఠాయి తినిపించి పోతిరెడ్డికి ప్రత్యేక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. నాయకుడంటే నమ్మించేవాడు కాదు నడిపించేవాడు, గెలిచేవాడు కాదు గెలిపించేవాడు, సామాజిక బాధ్యత కంటే కూడా ముఖ్యమైనది వ్యక్తిగత బాధ్యత. పైన తెలిపిన బాధ్యతలన్నీ కలగలిపిన నాయకుడు మన పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. తన



ఇంటి వద్దకు చేరి కేక్ కట్ చేసి తినిపించి శాలువా కప్పి తన అభిమానాన్ని చాటుకొని భారీ స్థాయి లో శుభాకాంక్ష లు తెలియజేశారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి నాయకుడి గా అంచలంచలు గా ఎదుగుతూ లక్ష్మీపురం పంచాయతీకి సర్పంచ్, ఉప సర్పంచ్ గా దశాబ్ద కాలం పాటు సేవలు చేసి తనదైన శైలిలో ఆపదలో ఉన్న వారికి ఆత్మీయుడుగా జనాదరణ పొందుతూ తనకంటూ ప్రజల్లో ఒక సముచిత స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి పోతిరెడ్డి. ప్రజాసేవలో తనకు తానే సాటి బూర్గంపాడు మండల వ్యాప్తంగా ప్రజాదారణ పొందుతున్న నాయకుడు. నిన్న తన పుట్టినరోజు కావడంతో అభిమానులు తను ఇంకా ఉన్నత మైన స్థాయి లో ఉండాలని ఆశీర్వదించారు. ఇటువంటి పుట్టిన రోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ప్రజా సేవలో ఎల్లప్పుడూ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని అభిమానులు కార్యకర్తలు దీవించారు

# పోలవరం ముంపు బాధిత గ్రామాలకు న్యాయం చేయండి

### ■ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం

**బూర్గంపాడు ఏప్రిల్ 11 నవభూమి:** రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో భాగంగా బూర్గంపాడు విచ్చేసిన సందర్భంగా గోదావరి ముంపు బాధిత గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపించాలని బూర్గంపాడు వైపు గోదావరి సరిహద్దు ప్రాంతంలో కరకట్టలు నిర్మించాలని కే.వి రమణ, భూపల్లి నరసింహారావు, గూడూరి వెంకన్న ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కే.వి.రమణ పత్రిక ప్రకటన విడుదల చేశారు. బూర్గంపాడు మండలంలో ఆంధ్రప్రదేశ్ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా గోదావరి ముంపు తీవ్రత పెరిగిందని వర్షం పడుతుందంటే రైతులు రైతు కూలీలు వ్యాపారస్తులు సాధారణ ప్రజానీకం వరద భయంతో గజగజ వనికే పరిస్థితి దాపురించిందని విచారం వ్యక్తం చేశారు.

గోదావరి ముంపు తీవ్రత నుండి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతూ గతంలో రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో 2013 భూ సేకరణ చట్టాన్ని అనుసరించి ముంపు బాధిత ప్రాంత ప్రజలకు సమగ్ర పరిహారం పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పి పి ఏ )నుండి ఇప్పించాలని, ఎత్తైన ప్రాంతాలలో పక్కా గృహాలు నిర్మించి తద్వారా శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ తో బూర్గంపాడు మండల కేంద్రంలో 2022 ఆగస్టు 19 నుండి 53 రోజులు కుల



మతాలు రాజకీయా పార్టీలకతీతంగా రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందని మంత్రికి వివరిస్తూ ఆ సందర్భంలో తమరు దీక్షా శిబిరాన్ని సందర్శించి మీకు అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడి బాధితులకు పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కావున న్యాయం చేయాలని వేడుకోవడం జరిగింది. అదేవిధంగా మండలంలో గోదావరి సరిహద్దు ప్రాంతం వెంబడి వరద తీవ్రత నుండి రక్షణగా కరకట్టలు నిర్మించాలని విజ్ఞప్తి చేశామని తెలియజేశారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు భూపల్లి నరసింహారావు, కె.వి రమణ, గూడూరి వెంకన్న, ఇరుగు ఈశ్వరరావు, హరి ప్రసాద్, లక్కోజు విష్ణు తదితరులు రెవెన్యూ మంత్రికి వినతి పత్రం అందించడం జరిగింది

# సాంఘీక సమానత్వ సాధనే మహాత్మా పూలేకు నిజమైన నివాళి

### ■ సింగరేణి సీఎండీ బలరామ్



**కొత్తగూడెం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** మహాత్మా జ్యోతిరావ్ పూలే మహిళా విద్య కోసం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సకలజనుల సామాజిక న్యాయం కోసం పోరాడారని, సమాజంలో సాంఘిక సమానత్వం సాధించి చూపటమే మహాత్మ జ్యోతిరావ్ పూలేకి నిజమైన నివాళి అవుతుందని సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శుక్రవారం జరిగిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ 150 సంవత్సరాలకు పూర్వమే శ్రీ జ్యోతిరావ్ పూలే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా శ్రమించారని, అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా దళితుల తరఫున పోరాడారని వివరించారు. తన భార్య సావిత్రి పూలేకి స్వయంగా విద్య నేర్పి, మహిళ ఉద్యమానికి నాయకత్వం వహించేలా చేశారని, ఆయన గొప్ప



నిస్వార్థ సంఘ సంస్కర్త, మానవతావాది అని ప్రశంసించారు. సనాతన మూఢాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమాలు నడిపారని, అన్ని జాతుల, కులాల వారికి సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం తన జీవితాన్ని ధారపోసారని, ఆయన మహోన్నత సిద్ధాంతాలు మనకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సభా కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభాని అధ్యక్షత వహించి మాట్లాడారు. బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధిగా డీ.జీ.ఎం చౌటపల్లి ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. సింగరేణి భవన్ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే దేశానికే ఆదర్శం

### సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు ఏప్రిల్ 11 నవభూమి:** విద్య విధానంలో బడుగు బలహీన వర్గానికి విద్య అందరికీ అందించిన ఆదర్శమూర్తి అని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సారపాక కార్యాలయంలో జ్యోతిరావు పూలే 198 జయంతి పూలే పటానికి పూలమాలేసి జోహార్లు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంటరాని వారికి పాఠశాలలు నడపటానికి పులే యూరోపియన్లు ఆర్థిక సాయం పోందారు. క్రైస్తవ విద్య సంస్థలు దళితులకు విద్య సహకారాలు అందించాయి. పూలే ఆంగ్లేయుల విద్య సేవలను మెచ్చుకున్నారు. ఆయన్ను అపార్థం చేసుకున్న బ్రాహ్మణులు జ్యోతిబా క్రైస్తవ పుచ్చుకున్నారని దుష్ప్రచారం చేశారు. మహాత్మ జ్యోతిబా పూలే సావిత్రిబాయి పులే దేశంలో నిలుస్తారు. బాలికల అంటరాని వారి విద్య దళిత మహిళల విముక్తి సామాజిక విప్లవ మొదలగునవి రంగాల్లో పనిచేసిన గొప్ప నాయకుడని సామాజికంగా అంటరాని కులాలకు దీటుగా ముందుండి నిలబడి విద్య వైద్యం అనేకమైన సదుపాయాలు దళితులకు వెనుకబడ్డ వర్గాలకు విద్యనే అందించిన సావిత్రిబాయి జ్యోతిరావు పూలే కి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, అబిదా, మీనా, నాగమణి, మరియమ్మ, యశ్వంత్ పాల్గొన్నారు

## సీత రామ ప్రాజెక్ట్‌ను సందర్శించిన బిజెపి నేతలు



**జూలూరుపాడు, ఏప్రిల్ 11 (నవభూమి ప్రతినిధి)** ఉమ్మడి జిల్లాలో రైతు సమస్యలు తెలుసుకోవడానికి బి జె పి అనుబంధ కిసాన్ మోర్చా బృందం జాతీయ కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో సీతారామ ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలో రైతాంగం యొక్క వ్యవసాయం వర్షాధారం మీద ఆధారపడిం దన్నారు. గోదావరి జలాల కోసం భూములు త్యాగం చేశారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా మొదట జిల్లాలో ఉన్న రైతాంగానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ ఆయకట్టు గోదావరి జలాలు ఇవ్వటం సమంజసం కాదని అన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు పక్షపాతంగా వ్యవహరించి తమ ప్రాంతాలకు తరలించడం మంచి పద్ధతి కాదని ఆక్షేపించారు. తక్షణమే భద్రాది కొత్తగూడెం జిల్లాలో ఉన్న చెరువులు అన్నిటికీ పిల్ల కాలువల ద్వారా ఇచ్చే కార్య క్రమాలు వేగవంతం చేయాలని సూచించారు. లేని పక్షంలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని అన్నారు. ఈ కార్య క్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్,నాయకులు ఈ వి రమేష్,నంబూరి రామ లింగేశ్వరరావు, నున్న రమేష్, సిరిపురపు ప్రసాద్, చంద్రశేఖర్, తెల్లం నరసింహారావు, భూక్య రమేష్, నిమ్మటూరి రామారావు పాల్గొన్నారు

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు





**కొత్తగూడెం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు సింగరేణి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిఎం(పర్సనల్) కవితా నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరక్టర్(పా),(పిపి) కే.వెంకటేశ్వర్లు విశిష్ట అతిధి గా డైరెక్టర్ (ఈఎం) డి.సత్యనారాయణ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహాత్మా జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు.అనంతరం కేక్ కట్ చేసి సింగరేణియులకు మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ సంస్థ ఛైర్మన్ బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని దీనికోసం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించారని జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. సామాజిక సంస్కర్త,విద్యావేత్త అయిన మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల కోసం, కుల వివక్ష,లింగ అసమానతలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని, ముఖ్యముగా మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా శ్రమించారని,అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా దళితుల తరపున పోరాడారని వివరించారు. అందరం సమానత్వం పాటిస్తూ కలసి కట్టుగా ఉంటూ,మహాత్మా జ్యోతిరావు పూలే నిర్దేశించిన మార్గాన్ని అందరూ తూచ తప్పకుండా పాటించటమే మనం వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు,గుర్తింపు సంఘం(ఏఐటియూసి) జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ ఎస్.వెంకటా చారి, సింగరేణి బిసి చీఫ్ లజసన్ ఆఫీసర్ పి.హరి శంకర్, కార్పొరేట్ ఎస్‌సి లైసన్ ఆఫీసర్ జి.మాలకొండయ్య, కార్పొరేట్ బిసి %డ% ఓబిసి లైజన్ ఆఫీసర్ మురళి, కార్పొరేట్ బిసి %డ% ఓబిసి ప్రెసిడెంట్ ఏ.నాగేశ్వర రావు, బిసి, ఓబిసి జనరల్ సెక్రటరీ ఎన్.రమేష్,వైస్ ప్రెసిడెంట్ వి.వేంకటేశ్వర రావు, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కే.వి.ప్రకాష్, బ్రాంచ్ సెక్రటరీ జే.సతీష్, ఎస్సి ఎస్టి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు,జిఎంలు(సిపిపి) ఏ.మనోహర్,(ఎఫ్ ఏ) ఎం.సుబ్బారావు,(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్,(ఈ%డ%ఎం) ఎలిశా తదితరులు పాల్గొన్నారు

# అంధకార సమాజానికి వెలుగుదారి జ్యోతిరావ్ పూలే

- సామాజిక అణచివేతలపై పూలే పోరాటాలు ఆదర్శం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం, ఏప్రిల్ 11,నవభూమి ప్రతినిధి:** సమాజంలో కొనసాగుతున్న వివక్షతకు, అణచివేతలకు గురవుతూ అంధకారంలో మగ్గుతున్న పీడిత కులాలకు, మహిళలకు వెలుగుదారి చూపిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావ్ పూలే అని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే 199వ జయంతిని శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో అక్షరాస్యత కేవలం 11 శాతమేనని, సమాజంలో 89శాతం మందిని చదువుకు దూరం పెట్టిన పరిస్థితిలో ప్రధానంగా దళిత, బహుజన, మహిళలకు జ్యోతిరావు పూలే వారిలో జ్ఞాన కాంతులు వెలిగించారని కొనియాడారు. కులం పేరిట, ధర్మం పేరిట ప్రజలను అజ్ఞానంలో ఉంచేందుకు చేసిన కుట్రలను తిప్పి కొడుతూ ప్రజలను చైతన్యవంతం చేసేందుకు పూలే తన జీవితాన్నే అంకితం చేశారని అన్నారు. దళిత, బహుజన, స్త్రీల చదువుకోసం 1848లోనే తన సహచరి సావిత్రి బాయ్ పూలే, ఫాతిమా షేక్ సహకారంతో భారత దేశంలో తొలి పాఠశాలను స్థాపించాడని, గ్రామాల్లో ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాడని, బాల్యవివాహాల రద్దు, వితంతు స్త్రీల పునర్ వివాహం కోసం కృషి చేసి వారికి మెరుగైన జీవితం అందించారని కొనియాడారు. స్వేచ్ఛా, సమానత్వం, సంక్షేమం, అందరూ ఆనందంగా బ్రతకాలన్న లక్షల్ని తన జీవితంలో భాగం చేసుకొని జీవితాన్ని సార్థకత చేసుకున్న పూలే నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశించిన లక్షలను నెరవేర్చేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నూనావత్ గోవిందు, బత్తుల సురేష్, కత్తెర్ల రాములు, అజీజ్, కొచ్చెర్ల జోసెఫ్, కొచ్చెర్ల రాకేష్, సోమయ్య, బాజోజు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి

**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 11 :** భారతదేశ సంఘ సంస్కర్త, మహత్మ జ్యోతిరావు పూలే ఆశయాల కోసం పోరాడదామని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. మహత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా శుక్రవారం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో జరిగిన కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు మాట్లాడుతూ శూద్రులకు చదువులకు దూరం చేసిన మనువాదాన్ని తోసిపుచ్చి చదువు ద్వారానే మనిషి విజ్ఞానవంతుడవుతాడని, మనువాదానికి వ్యతిరేకంగా మహత్మ జ్యోతిరావు పూలే పోరాడారన్నారు. మహిళలను తక్కువ చేసి వీరికి చదువులు అవసరం లేదని వంటింటికే పరిమితం చేసిన మనువాదులకు వ్యతిరేకంగా 1948లో మహారాష్ట్ర పూణే నగరంలో స్త్రీలకు పాఠశాలను ఏర్పాటు చేసిన మహానీయుడు పూలే అన్నారు. సమాజసేవ కోసం సత్య సామాజిక సంస్థను ఏర్పాటు చేసిన సంఘ సంస్కర్త అన్నారు. పూలే ఆశయ సాధన కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల శ్రీనివాసరావు, తాటి -వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, నాయకులు గాదె -లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, తాటి నిర్మల, జ్వాలా నర్సింహారావు, మేకల రవికుమార్, పోటు పూర్ణచందర్రావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయిలో బహుమతి సాధించిన వర్షిత



**జూలురుపాడు, ఏప్రిల్ 11 (నవభూమి ప్రతినిధి)-** జాతీయ స్థాయిలో బాలలకు నిర్వహించిన కథల పోటీలలో జూలురుపాడు మండల పరిధిలోని పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని భూక్యా వర్షిత జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి మండల ఖ్యాతిని దశ దిశల చాటి పేరు ప్రఖ్యాతులు తెచ్చారు.మాచిరాజు బాల సాహిత్య పీఠం వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బాలల కథల పోటీలు 2025 పేరిట నిర్వహించిన పోటీలలో 7వ తరగతి చదువుతున్న భూక్యా వర్షిత వ్రాసిన జంక్ ఫుడ్ తింటే అనే కథను పోటీలకు పంపారు.ఈ పోటీలకు వచ్చిన 541 ఎంట్రీలలో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకున్నారు. జాతీయ స్థాయిలో భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పేరు మారు మ్రోగేలా చేసిన వర్షిత ను ఆమె తల్లి దండ్రులు విజయ,హాతీరాం లను గ్రామస్థులను అభినందిస్తున్నారు. ఆమెను ప్రోత్సహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్, తెలుగు ఉపాధ్యాయిని వురిమళ్ల సునందను పలువురు ప్రశంసిస్తున్నారు

## నర్సాపురం రామాలయం నూతన పాలకవర్గం

### చైర్మన్‌గా లేళ్ల అప్పిరెడ్డి తిరిగి ఏకగ్రీవంగా ఎన్నిక



**జూలూరుపాడు, ఏప్రిల్ 11(నవభూమి ప్రతినిధి)-** మండల పరిధిలోని పడమట నర్సాపురం రామాలయం నూతన పాలకవర్గం ఎన్నిక గురువారం జరిగింది. ఆలయ నూతన కమిటీ చైర్మన్ గా లేళ్ళ అప్పిరెడ్డి తిరిగి రెండవ పర్యాయం ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా నాగ శ్రీనివాసరావు యాదవ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సహకారం తో గుడిలో ధార్మిక కార్యక్రమాల నిర్వహణతోపాటు,ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాజా రమేష్,పునాటి మల్లికార్జునరావు, వెలగా చిన్నబ్బాయి, గూడూరి శివరామయ్య,వెలగా శ్రీహరి, హరిబాబు, ముువ్వ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబా పూలే జయంతి



**ఏర్రుపాలెం, నవభూమి, ఏప్రిల్ 11 :** మండల పరిధిలోని కంద్రిక గ్రామములో కిండిల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగినకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు వి.అనూష మాట్లాడుతూ సామాజిక అసమానతలనురూపుమాపిన సంఘసంస్కర్త,అణగారిన వర్గాల ఆశా జ్యోతి,బడుగు బలహీన వర్గాలస్ఫూర్తి ప్రదాత,అంటరానితనం,కులవివక్ష నిర్మూ లనకోసం జీవితాంతం కృషిచేసిన మహా నుభావుడని అన్నారు.సమాజంలో సగ మైన మహిళలకు సమాన హక్కులు కల్పించాలని గళమెత్తినయుగ పురుషుడ అనిసామాజిక అంతరాలపై తనకలంతో 'గులాంగిరి' ద్వారా యుద్ధ శంఖం పూరించిన యోధుడుఅని కొనియాదారు. మహాత్మ జ్యోతిబా పులేచిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు సోమ్లా నాయక, రంగా,కొండా,రవి నాయక్,సొసైటీసభ్యులు బి రమేష్,జి పుల్లారెడ్డి,కనకవల్లి,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ పెట్రోలు డీజిల్ ధరలను పెంపుపై నిరసన






**అశ్వారావుపేట టౌన్ ఏప్రిల్ 11 నవభూమి:** ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్న తరుణంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి భారత ప్రజలపై మోయలేని భారము మోపుటం దుర్మార్గమని సిపిఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ విమర్శించారు. దేశ వ్యాప్తంగా కేంద్రం పెంచినటువంటి గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎంఎల్ మాస్ లైన్ దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో నిరసన ప్రదర్శనలు ధర్నాలు నిర్వహించాలని జాతీయ కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా అశ్వారావుపేటలో బస్టాండ్ సెంటర్ నందు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ 2014 నుండి ఈనాటి వరకు మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యవసర ధరలు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ఇబ్బడింపుడుగా పెరిగాయని పెరిగిన ధరల వల్ల భారత ప్రజానీకం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవటం జరుగుతుందని ఆయన విమర్శించారు. అందుకని కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, మండల కార్యదర్శి కుంజ అర్జున్ రావు, ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు జె శ్రీనివాస్, ఈస్ట్ మహేశ్వరావు, పొదిలి వెంకటేశ్వరరావు, పాయం పోతురాజు, కంగాల రంగారావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యలమందల జగదీష్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 11:** నాయి బ్రాహ్మణ సంఘ నగర అధ్యక్షుడు జగదీష్ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం నగరంలో ఆయన అభిమానులు, సంఘ సభ్యులు, సహచర జర్నలిస్టులు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సరిత క్లినిక్ సెంటర్లోని నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నందు సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగదీష్ పుట్టిన రోజు సందర్భంగా వందనం గ్రామంలోని ఇటీవల కాలంలో మరణించిన మంచికంటి రాములు, నేరడ గ్రామానికి చెందిన శ్రీపతి రాములు, ఖమ్మం నగరంలోని చెరువు బజారుకు చెందిన మేడిపల్లి రాము కుటుంబాలకు తొమ్మిది రకాల నిత్యవసర సరుకులతో పాటు 25 కేజీల బియ్యం అందించారు. నగర ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నందు యూనియన్ నాయకులు, కెమెరామాన్లు, పత్రికా విలేకరులు, ఉద్యమ నాయకులు, దొడ్డి కొమరయ్య తదితరులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రేవతి సెంటర్లో సాయి, శుభం, గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఖానాపురం రామాలయం నరేష్, నాగేశ్వరరావు, పవన్, దేవిష్ యూత్ ఆధ్వర్యంలో, పాండురంగాపురం వీరేష్



సాయి, రానా, యూత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర నాయి బ్రాహ్మణ సంఘ కుల పెద్దలు, ప్రెస్ క్లబ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పాత్రికేయుల సహకారంతోనే ప్రజాపాలన ఏర్పాటు

- ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అవకాశం కల్పిస్తాం
- పాత్రికేయుల ఇష్టగోష్ఠిలో మాలోత్ మంగిలాల్ నాయక్




**జూలురుపాడు,ఏప్రిల్ 11 (నవభూమి ప్రతినిధి)-** ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసన,కార్య నిర్వాహక, న్యాయ,మీడియా నాలుగు పాదాలలో ప్రాధాన్యత కలిగి ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి వరుసలో ఉన్న మీడియా ప్రతినిధులు కృషి గొప్పదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగిలాల్ నాయక్ వెల్లడించారు.వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సూచన మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఇష్టా గోష్టి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మీడియా సహకారం మరువ లేనిదని వారు కలంతో చేసిన పోరాటం ఉద్యమానికి వెన్ను దన్నుగా నిలిచిందన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన ఉద్యమ పార్టీ కలానికి సంకెళ్లు వేసి భావ ప్రకటన స్వేచ్ఛను హరించిందన్నారు.నిరసన తెలిపటానికి సైతం అవకాశం ఇవ్వకుండా ఇందిరా పార్కు వద్ద నిషేధాజ్ఞలు విధించిందన్నారు.విలేకరులకు ఇంటి స్థలాలు,ఇళ్లు,తదితర అవకాశాలు కల్పిస్తామని ఆశలు కల్పించి నిరాశ పరిచారన్నారు.దశాబ్ద కాలం తర్వాత ప్రజలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ఈ యజ్ఞంలో పాత్రికేయులు పోషించిన పాత్ర కాంగ్రెస్ పార్టీ మరచిపోదన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇప్పటికే విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్య క్రమం పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,రాజీవ్ యువ వికాసం తదితరాలలో అవకాశం కోసం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు,దొండపాటి వాసు, లచ్చా నాయక్,ముత్తినేని గోపి,మిరియాల కిరణ్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.

# మైలారంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**కొత్తగూడెం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** గురువారం సాయంత్రం సమయంలో గుర్తుతెలియని 65నుండి 70 ఏళ్ల మధ్య వయసుగల ఒక గుర్తు తెలియని వ్యక్తి లక్ష్మీదేవి పల్లి మండలం మైలారం గ్రామం బస్సు షెల్టర్ వద్ద స్పృహ తప్పి పడిపోయాడు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రమే చనిపోయాడు డాక్టర్ వెల్లడించారు. సదరు గుర్తు తెలియని వ్యక్తి గత కొంతకాలం నుండి మైలారం పరిసర ప్రాంతాలలో బిక్షాటన చేసుకుంటూ బ్రతికేవాడని అతని యొక్క పూర్తి వివరాలు తెలియవని గ్రామస్తులు తెలియపరిచినారు. మృతదేహం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి లోని మార్చురిలో భద్రపరిచారు.

# వెంకటేశ్వరుని సేవలో సుప్రీంకోర్టుమాజీ ప్రధాన న్యాయమూర్తి దంపతులు





**ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రియల్ 11:** తెలంగాణ తిరపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని సుప్రీంకోర్టు మాజీన్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణదంపతులు దర్శించుకుని ప్రత్యేకపూజలునిర్వహించా రు.వారికి ఆలయసిబ్బంది,అర్చకులు దేవాలయ సాంప్రదాయం ప్రకారం స్వాగ తం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రములు,తీర్థ ప్రసాదములు అందించారు.మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ,ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు,వాసిరెడ్డి శివకుమారి స్వాగతం పలికారు.ఎల్వి రమణ మాట్లాడుతూ ఆలయనికి వస్తే ఎంతో ప్రశాంత వాతావరణం ఉండాలని, ఆలయ అధికారులు ఆలయ ప్రాంతంలో గ్రీనరీ ఉండేలా ఏర్పాటుచేస్తే భక్తులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వా హణాధికారి కొత్తూరు జగన్ మోహన్రావు, ధర్మకర్తఉప్పల శ్రీరామచంద్రమూర్తి,ఆలయ పర్యవేక్షకురాలుకె విజయకుమారి,ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,రాజీవ్ శర్మ,మురళీమోహన్ శర్మ,వేద పండితులు విజయకృష్ణ,సాయి అభిలాష్ శర్మ,గ్రామ స్తులు గొల్లపూడి వెంకటేశ్వరరావు,సుక వాసి రమేష్,నన్నపనేని రామారావు, చొప్పవరపు శ్రీను,బోర్ర మురళి,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాన్సన్ నాయక్ పర్యటన

**జన్నారం, నవభూమి :-** మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి భుక్యా జాన్సన్ నాయక్ పర్యటించారు. కామన్ పల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త జాడి వెంకటేష్ ప్రమాదవశత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించారు అనంతరం ఇటీవల వివాహం చేసుకున్న అదే గ్రామానికి చెందిన పసుల రాజన్న సుజాతలని వారి నివాసానికి వెళ్లి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కిష్టాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో సూర్య నవగ్రహాలు మహాగణపతి విగ్రహ యంత్ర ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- కౌలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ.500 రూపాయలు నిర్ణయించి ఇవ్వాలి
- పని ప్రదేశాలలో ఉపాధి హామీ కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి
- రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్



**ములకలపల్లి ఏప్రిల్ 11 నవభూమి:** గత రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని ఒడ్డు రామవరం, వి.కే రామారం గ్రామాల ఉపాధి పని ప్రదేశాలను ఆయన సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కూలీలకు గత రెండు నెలలుగా బిల్లులు రాక అవస్థలు పడుతున్నారు పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు రోజు కూలి 500 రూపాయలు నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో టెంటు, మంచినీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు, పారా, గడ్డపార, కనీస మౌలిక సదుపాయాలు ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో పోరాటాల ఫలితంగా ఉపాధి చట్టం వచ్చిందని ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వర్యం చేయడానికి కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలని లేని పక్షంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉపాధి హామీ కూలీలను సమీకరించి ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు, మండల కార్యదర్శి మాలోతు రావూజా, గిరిజన సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, అమల, జగ్గు మరియు హేమని తదితరులు పాల్గొన్నారు

# 27న వరంగల్ సభను జయప్రదం చేయండి

- పాతికేళ్ల పార్టీ సభ దద్దరిల్లాలి
- గ్రామాలలో గులాబీ జెండా ఎగరాలి
- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర





**భద్రాచలం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భద్రాచలం నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా దండుకట్టాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. పార్టీ పాతికేళ్ల సభ కనీవినీ ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ ఇంచార్జ్ మానె రామకృష్ణ అధ్యక్షతన స్థానిక రెడ్డి సత్రంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర.వరంగల్ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు. మీరంతా కష్టపడి గెలిపిస్తే. ఇక్కడి ఎమ్మెల్యే మిమ్మల్ని, పార్టీని ద్రోహం చేసి వెళ్లిపోయారు. అయినా బాధ లేదు. రేపో మాపో మళ్లీ ఉప ఎన్నికలు రాబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవడం ఖాయం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మాట్లాడుతూ వరంగల్ సభ దిగ్విజయానికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు రాంబాబు, నర్సింహ మూర్తి, దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, కృష్ణారెడ్డి, కణితి రాముడు, బోదెబోయిన బుచ్చయ్య, రేసు లక్ష్మీ, సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో అఖిలభారత కిసాన్ సభ




**ఏర్రుపాలెం, నవభూమి, ఏప్రియల్ 11:** భారత రైతాంగ ఉద్యమంలో అఖిల భారత కిసాన సభ (ఏఐకేఎస్) ముఖ్య భూమిక పోషిస్తుందని రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య అన్నారు. మండల పరిధిలోని భీమవరంగ్రామ బోడే పూడి భవనంనందుశుక్రవారం జరిగిన కార్యక్రమంలో వీరయ్య మాట్లాడుతూ భారత రైతాంగ ఉద్యమంలోఅఖిలభారత కిసాన సభ(ఏఐకేఎస్) ముఖ్యభూమిక పోషిస్తుందని అన్నారు.సీపీఎం కార్యా లయంలో ఏఐకేఎస్ 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రైతుసంఘ పతాకాన్ని రైతుసంఘం జిల్లా నాయకులు గొల్లపూడి పెద్దకోటేశ్వరరావు ఆవిష్కరించ రు.రైతులుపండించిన పంటకుగిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడాన్ని వ్యతి రేకిస్తూ చేసిన పోరాటంలో వేలాది మంది రైతులు ప్రాణాలు కోల్పోయారన్నారు. మోడి ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేకచట్టాలపై,విధానాలపైదేశ వ్యాప్త%శీ% గా రైతాంగాన్ని సంఘటితం చేస్తూ రైతు సంఘంపోరాటంచేస్తుందన్నారు.అనంత రం రైతుసంఘం గ్రామ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా అనుమోలు మోహన్ రావు,గొల్లపూడి నారాయణ,12 మంది కమిటీసభ్యులనుఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్,రైతు సంఘం నాయకులునల్లమోతు హనుమంతరావు, అనుమాల మోహనరావు,షేక్ జానీ, నారాయణ,బాబు,స్వామి,సుబ్బారావు, గొల్లపూడి చిన్నకోటేశ్వరావు రాజారావు, అజనేయులు తదితర్లు పాల్గొన్నారు.

## గుంటుపల్లి గోపవరంలో పోషక పక్షంపై అవగాహన



ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రియల్ 11 : మధిర ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి గోపవరం గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమంపైగర్భిణీలు బాలింతలతో శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ ఈనెల ఎనిమిదో తేదీ నుండి 22వ తేదీ వరకు పోషణ పక్షంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నమని అన్నారు.శుక్రవారం గ్రామ అంగ న్వాడి టీచర్ మండదపురాజేశ్వరి ఆధ్వ ర్యంలో గర్భిణీల, బాలింతల, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. వారు తీసుకోవాల్సిన ఆహారంపై పలు సూచనలు అందించారు. గర్భందాల్చిన మహిళలు డెలివరీ వరకు ఆరోగ్యంపట్ల శ్రద్ధతీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి చిన్నారులకు శు భ్రత పరిశుభ్రతపై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకమ్మ, వెంకట నరసమ్మ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు

## పాఠశాలలకు యూనిఫామ్ క్లాత్ పంపిణి



టేకులపల్లి ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి: పాఠశాల విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్ క్లాత్ ను ఆయా పాఠశాలలకు శుక్రవారం స్థానిక ఎంఈఓ అజ్మీర జగన్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలు, బాలురకు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా యూనిఫాం క్లాత్ అందజేయనుంది. అందులో భాగంగా ఈరోజు ఆ యూనిఫాం క్లాత్ ను పాఠశాలలకు ఎంఈఓ అందజేయడం జరిగింది. 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను యూనిఫామ్ విద్యార్థులకు అందజేయాల్సి ఉంది. ఈ ఏడాది జూన్ 1వ తేదీ నాటికి విద్యార్థులకు యూనిఫామ్ డ్రస్సు కుట్టించి ఇవ్వడానికి విద్యాశాఖ నిర్ణయించింది. ఈ యూనిఫాం డ్రస్సులను కుట్టే పనులను డ్వాక్రా గ్రూపు మహిళలకు ప్రభుత్వం అప్పగించింది. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంఈఓ తో పాటు కాంప్లెక్స్ హెచ్ఎం జోగా రవి, టేకులపల్లి ఎంపీపీఎస్ హెచ్ఎం వెంకయ్య, ఎం ఆర్ సి స్టాఫ్ భాస్కర్ రావు, సంధ్యారాణి, గోపాలరావు, సి ఆర్ పి లు నాగేశ్వరరావు, రవి భాస్కర్, చంద్రరావు, అబ్బయ్య, బాలాజీ పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ జైత్ర యాత్ర

చేగుంట ఏప్రిల్ 12 నవభూమి- చేగుంట మండల కోఆర్డినేటర్ జనగామ మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మల్లారెడ్డి అన్నారు. చేగుంట మండలంలోని బి కొండాపూర్, నుండి బోనాల గ్రామం వరకు ఇంటింటా జైత్రయాత్ర వివరాలను తెలియజేస్తూ కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ జనరల్ సెక్రటి మొజామిల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు మద్దూరి రాజు కిసాన్ కార్యకర్తలు పాల్గొన్నారు

## బహుజనుల చైతన్య దీప్తి మహాత్మా జ్యోతి బా పూలే

### ■ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన వేల్పుల



జూలూరుపాడు, ఏప్రిల్ 11 (నవభూమి ప్రతినిధి)- మంచి చేయడానికి తప్పుదు మార్గాన్ని ఎంచుకోకూడదు.అన్యాయం తన పట్ల జరిగినా, పక్కవాడిపట్ల జరిగినా ఎవరూ సహించకూడదు. దేవుడు ఒక్కడే. ఆయనే అందరినీ సృష్టించాడు. స్త్రీ అయినా పురుషుడైనా అందరూ స్వేచ్ఛగా పుట్టారు.అన్ని హక్కుల్నీ అందరూ సమానంగా అనుభవించాలని ప్రకటించి బహుజనులను చైతన్య పరచిన మహనీయుడు సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని తెలంగాణ ఉద్యమ కారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహా రావు అన్నారు.ఆయన 198 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమంలో పాల్గొని ప్రసంగించారు. దేశంలో తొలి తరం సామాజికవేత్త,కుల వివక్షత రూపు మాపి, వెనుక బడిన వర్గాలకు అండగా నిలిచారు.మహిళల అభివృద్ధికి విశేష కృషి చేసి చదువు నేర్పించి సాధికారత కల్పించారని ప్రశంసించారు. తన సతీమణి సావిత్రి భాయి పూలే ను మొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చి దిద్దిన ఘనత ఆయనకే దక్కుతుంది అని అన్నారు. పూలే స్ఫూర్తి తో ఆయన ఆశయాలను నెరవేర్చటమే ఆయనకిచ్చే ఘన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్,వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు), ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, ఏదులపురం గోపాలరావు,నర్వనేని పుల్లారావు, లచ్చు నాయక్, మోదుగ రామకృష్ణ,నవీన్ రాథోడ్,రామిశెట్టి నాగేశ్వరరావు,ముత్తినేని గోపి, మిరియాల కిరణ్ కుమార్,ముదిగొండ వెంకటప్పయ్య,మాదుగుల నాగరాజు,మల్కం బద్రం,పత్తిపాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

### ■ పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



భద్రాచలం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి: భద్రాచలం పట్టణంలో ఈరోజు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ,దళిత సంక్షేమ సంఘం తెలంగాణ మాదిగ దండోరా బీసీ,ఎస్సీ ఎస్టీ,ముస్లిం మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెల్లం వెంకటరావు మాట్లాడుతూ.ఆధునిక భారతదేశ చరిత్రలో సామాజిక పరివర్తన ఉద్యమాలకు బలమైన పునాది వేసిన ప్రముఖ గొప్ప వ్యక్తులలో మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మ జ్యోతిరావు పూలే. మహాత్మ జ్యోతిరావు పూలే కి చిన్నప్పటినుండి చత్రపతి శివాజీ మహరాజ్ అంటే అభిమానం ఎక్కువ, అందువల్ల శివాజీ,జార్జి వాషింగ్టన్ల జీవిత చరిత్రలు ఆయన మీద ప్రభావితం చేయడం మూలంగా దేశభక్తి,నాయకత్వ లక్షణాలు ఎక్కువగా ఉండేవి. థామస్ రచించిన మానవహక్కులు అనే పుస్తకం పూలే ఆలోచనలను ఎక్కువగా ప్రభావితం చేశాయి అని అన్నారు. స్వదేశీ మనువాద అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ బహుజనుల స్వశక్తి పాలన ఉండాలని భావి సమాజంలోని వితంతువులకు పునర్వివాహం, బాలికలకు విద్య అందించి, అంటరాని కులాలకు పాఠశాలలను ఏర్పాటు చేసిన గొప్ప సామాజికవేత్త అని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేను చదివించి ఈ దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చి దిద్దిన గొప్ప యోధుడు. ప్రాచీన కాలంలో గౌతమ బుద్ధుని తర్వాత అంటరానితనం,కుల నిర్మూలన, మహిళా ఉద్ధరణ కోసం స్వేచ్ఛ సమానత్వం సోదర భావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువల కలిగిన సమసమాజ స్థాపన కోసం పాటుపడిన గొప్ప వ్యక్తులలో ప్రజల చేతనే మహాత్మా అని పిలిపించుకోబడిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలేని ఆధునిక బుద్ధునిగా చూడడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు అని అన్నారు. అంతిమంగా పూలే కొనసాగించిన సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన ఉద్యమానికి నీతి నిబద్ధతతో కొనసాగింపులు ఇవ్వడమే వారికి ఇచ్చే నిజమైన గౌరవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆర్ నారాయణ, డాక్టర్ విద్యాసాగర్, ఉదయ్ హాస్పిటల్ యాజమాన్యం ఈటె రాజేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు అలవాల రాజా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం. పేరాల నాగరాజు పూసల శ్రీనివాసచారి, బొలిశెట్టి రంగారావు, కాంగ్రెస్ నాయకులు రత్నం రమాకాంత్ మామిడి పుల్లారావు ఎస్.కె మునాఫ్ అరికెల తిరుపతిరావు, చాట్ల రవికుమార్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లకావత్ వెంకటేశ్వర్లు, మేకల లత,వేల్పుల సూర్య వాణి మాదిగ తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### ■ కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళి





మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 11, నవభూమి ప్రతినిధి: శుక్రవారం స్థానిక ఎన్.టీ.ఆర్. స్టేడియంలో ఉదయం 6:30 గంటలకు కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి వేడుకలు నామిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు, బలహీన, నిమ్న వర్గాల కోసం అనేక సేవలు చేసిన గొప్ప వ్యక్తిత్వం అని అన్నారు. ఆయన తన 'గులాంగిరి' పుస్తకం ద్వారా ఆధిపత్య కుల వ్యవస్థను సవాలు చేసి, సామాజిక, ఆర్థిక సమానత్వం మరియు స్త్రీ విద్య కోసం అవిశ్రాంతంగా పోరాడారని కొనియాడారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం సత్యశోధక సమాజాన్ని స్థాపించిన పూలే, విద్య ద్వారానే అసమానతలు తొలగిపోతాయని గట్టిగా నమ్మి, స్త్రీల కోసం అనేక పాఠశాలలు స్థాపించి, తన సతీమణి సావిత్రిబాయి ద్వారా విద్యాబోధన చేయించిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన జీవితాన్ని అర్థం చేసుకుని, ఆయన కోరుకున్న సమాన సమాజాన్ని నిర్మించేందుకు ఆయన రచనలను అధ్యయనం చేయాలని, ఆయనకు భారతరత్న బిరుదు ప్రదానం చేసి గౌరవించాలని ఈ సందర్భంగా కోరారు.

# 25లోగా అగ్నివీర్ ఎంపిక పరీక్ష కోసం అవివాహిత యువకులు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి**

**ఖమ్మంనగరం, నవభూమి, ఏప్రిల్ 11:** 2025-2026 నియామక సంవత్సరానికి అగ్నివీర్ ఎంపిక పరీక్ష కోసం జిల్లాలోని నిరుద్యోగ అవివాహిత యువకులు ఏప్రిల్ 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఆర్మీలో వివిధ కేటగిరిల వారీగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ (క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్), అగ్నివీర్ ట్రేడ్ మెన్ కు 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, అభ్యర్థులు వారి అర్హత ఆధారంగా ఏమైనా రెండు కేటగిరిలకు దరఖాస్తు చేసుకోవచ్చని, అదే విధంగా ఐటిఐ, డిప్లొమా, ఎన్ సి సి అర్హత పొందిన అభ్యర్థులకు బోనస్ మార్కులు ఉంటాయని, 13 భాషాలలో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఆన్లైన్ విధానంలో చేపట్టడం జరుగుతుందని, అభ్యర్థులు www.joinindianarmy.nic.in సందర్శించి తమ పేర్లను ఏప్రిల్ 25 లోగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ తదుపరి అభ్యర్థులు జూన్ 2025 మాసంలో సంబంధిత వెబ్ సైట్ నుండి అడ్మిట్ కార్డు పొందవచ్చని, అప్డేట్స్ కొరకు వెబ్ సైట్, అభ్యర్థులు వారి ఈ- మెయిల్ ఐడిని పరిశీలించాలని, మెరిట్ ప్రకారం ఎంపిక ఉంటుందని, ఇతర వివరాలకు సికింద్రాబాద్‌లోని రిక్రూట్మెంట్ కార్యాలయం ఫోన్ నెంబర్ 040-27740205లో సంప్రదించాలని ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# మర్రిగూడెంలో ఘనంగా అయ్యప్ప స్వామి పుట్టిన రోజు





**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 8 నవభూమి:** మండలంలోని మర్రిగూడెం గ్రామంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా రాయల గోపాలకృష్ణ దంపతులు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని మర్రిగూడెం భక్తులకి అందించారు. అనంతరం స్వామివారికి వేద పండితులు సాయి శర్మ స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి దర్శనం కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో మర్రిగూడెం అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి పల్లకి సేవలు నిర్వహించి ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి

**మంచిర్యాలజిల్లా ప్రతినిధి-నవభూమి-** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన అణగారిన కుల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.ఆయన గులాంగిరి, తృతీయరత్న, బ్రాహ్మణంచే కసాబ్ రచించి బడుగు బలహీన వర్గాల ప్రజలలో చైతన్యం తీసుకువచ్చాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కలగూర లింగయ్య, ఉపాధ్యక్షులు సిహెచ్ రాజ మల్లయ్య, నేరెళ్ల శంకర్, గౌరవ అధ్యక్షులు దుర్గం రాజేష్, గొడిసెల దశరథం, అధికార ప్రతినిధి కుంటాల శంకర్, సహాయ కార్యదర్శి సిర్ర దివాకర్,ఎమ్ శశిధర్,లు పాల్గొన్నారు

## రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొర్రీలు లేకుండా

# తక్షణమే కొనుగోలు చేయాలి





**తల్లాడ, నవభూమి, ఏప్రిల్ 11:** తల్లాడలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రైతుల ఓరి మొక్కజొన్న కేంద్రాలను సందర్శించే భాగంలో ఈరోజు ఖమ్మం జిల్లాలోని పలువురి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా అధ్యక్షుడు దు ఈ కోటేశ్వరరావు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబర్ రామలింగేశ్వర రావు సారధ్యంలో భారతి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రీ గోలి మధుసూదనా రెడ్డి చల్లదం మండలంలోని తల్లాడ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల కష్టసుఖాలను తెలుసుకున్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లాలోని వరి ధాన్యం ఎక్కడకక్కడే ఉప్పల రాశులుగా జిల్లా వ్యాప్తంగా కనబడుతుందని అన్నారు. ప్రభుత్వం చెప్పినట్లుగా కొనుగోలు ఏమాత్రం చేయడం లేదని దాన్ని ఎక్కడికక్కడికి రాశులు పేరుకుపోయాయని కొనుగోలు కాక రైతులు కల్లాల్లోనే ఎండ వేడి మి కొట్టుమిట్టాడుతూ పడిగాపులు కాస్తున్నారని రైతుల కష్టాలు వర్ణన తీతంగా ఉందన్నారు. తల్లాడ లో పరిస్థితి మరి దయనీయంగా ఉందన్నారు. తల్లాడ కేంద్రంలో పలువురు రైతులతో మాట్లాడారు. కదా 18 రోజుల నుంచి ఐదు రైతులు ఎండబోస్తూ తేమశాతం 10 లోపు ఉన్నప్పటికీ కూడా తాలు పేరుతో కొర్రెలు చెబుతూ కాటాలు వేయటం లేదని రైతుల తెలిపారు. ఈ విషయాన్ని తహసిల్దార్, సొసైటీ సీఈఓ తొను మాట్లాడి తక్షణమే ఈ ధాన్యాన్ని కాటాలు వేయించాలని తెలిపారు. రైతులు ఇన్ని రోజులు కళ్ళల్లో పడిగాపులు కాస్తుంటే ఈ ప్రభుత్వానికి కనబడటం లేదా అని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొర్రీలు లేకుండా ప్రతి గింజలు కూడా కొనుగోలు చేయాలని అన్ని రకాల వడ్లకు బోనస్ 500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనిపక్షంలో ప్రతి గింజ కొనె అంతవరకు రైతుల పక్షాన కిసాన్ మోర్చా ఉండి పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ పర్యటన కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, మందడపు సుబ్బారావు, రవీందర్, తల్లాడ మండల అధ్యక్షుడు చల్ల నాగులు, నాయకులు ఆపతి వెంకట రామారావు, తేజావత్ బాలాజీ నాయక్, గాదె కృష్ణారావు, పులి వెంకటేశ్వరరావు, పెరికె కిరణ్, చల్లా నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, రాయల రమేష్, సమ్మెట రాంబాబు, ఉద గిరి రామారావు, సంగీతం సాయి, చల్లా లక్ష్మయ్య, తమ్మిశెట్టి తిరుపతిరావు, ఈలప్రోలు మంగయ్య, భాను సీతారాములు రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రైస్ మిల్లర్లు ధాన్యం తరుగు తీయవద్దు

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
- నాణ్యత ప్రమాణాలు లేని ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపవద్దు
- ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 11:** యాసంగి పంట కొనుగోలు సమయంలో మిల్లర్లు ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం తరుగు తీయవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యాసంగి పంట కొనుగోలు ఖమ్మం జిల్లాలో ప్రారంభమైందని, జిల్లాలో 344 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటి వరకు 212 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేశామని, 25 కేంద్రాలు కొనుగోలు ప్రారంభించాయని, 13 కేంద్రాలలో ధాన్యం వివరాలు ఓపిఎంఎస్ లో నమోదు చేశారని తెలిపారు. యాసంగి సీజన్ లో జిల్లాలో రైస్ మిల్లులకు ధాన్యం అలాట్మెంట్ చేశామని, కొనుగోలు ప్రక్రియకు మిల్లర్లు సహకారం అందించాలని అన్నారు. కొన్ని రైస్ మిల్లులలో బస్తాకు నాలుగు కిలోల తరుగు తీస్తున్నట్లు సమాచారం అందుతుందని అన్నారు. నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు పంపుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లో తరుగు తీయడానికి వీలులేదని అన్నారు. ధాన్యం తూర్పారా పట్టిన తర్వాత మాత్రమే రైస్ మిల్లులకు తరలిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించే సమయంలో నాణ్యత ప్రమాణాలను వ్యవసాయ విస్తరణ అధికారి సర్టిఫై చేయాలని, నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని అన్నారు. రైస్ మిల్లులకు నాణ్యత ప్రమాణాలు లేకుండా ధాన్యం పంపిస్తే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మెమో జారీ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. రైస్ మిల్లులు నాణ్యత ప్రమాణాలు లేని ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని, అనవసరంగా తరుగు పేరిట కోతలు విధించవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో మరోసారి ధాన్యం భద్రపరిచే గోదాం ఖాళీ అవుతాయని, ఎటువంటి ఇబ్బందులు రావని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల దగ్గర ఏదైనా లోపాలు ఉంటే తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి గంగాధర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవభూమి


# ముందస్తు అరెస్టుకు గడ్డం రాజశేఖర్ ఆవేదన



**కొత్తగూడెం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** పార్టీకి దశాబ్దాలుగా సేవ చేసిన తనను అదే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముందస్తు అరెస్ట్ చేయడం దారుణమని సామాజిక వివక్షతో కూడిన చర్య అని జిల్లా యువజన నాయకుడు గడ్డం రాజశేఖర్, తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ పాలనలో అనేకసార్లు ముందస్తు అరెస్టులు ఎదుర్కొన్నా, రాజకీయ కార్యకర్తగా, ప్రజాస్వామ్యవ్యవస్థపై విశ్వాసంతో వాటిని స్వీకరించానన్నారు. కానీ, ఈ రోజు అదే నేను నిస్వార్థంగా శ్రమించి అధికారంలోకి తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో, అదే పార్టీకి శ్రమించి నన్ను, ఓ దళిత నాయకుడిని పోలీసులు అరెస్ట్ చేయడమంటే, ఇది గుండెను బాధ పెట్టే దృశ్యమన్నారు. ఎవరి ప్రోద్బలంతో ఈ అరెస్ట్ జరిగిందో తెలియదని, ఇది కాంగ్రెస్ పార్టీ లోపల దళితుల పట్ల నెలకొంటున్న మౌన వివక్షను చాటిచెప్పే చర్యగా కనిపిస్తోందన్నారు. ఇలాంటి చర్యలు, పార్టీ పట్ల విశ్వాసంతో పనిచేస్తున్న కార్యకర్తల నిబద్ధతను దిగజార్చేలా చేస్తాయి. కాంగ్రెస్ పార్టీ నిజమైన విలువలు, సమానత్వాన్ని కాపాడాలని కోరుకుంటూ, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, పార్టీ ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.

# సెక్టార్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలి-సీపీ సునీల్ దత్

**ఖమ్మం, క్రైం, నవభూమి, ఏప్రిల్ 11:** సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని తద్వారా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సెక్టార్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న సెక్టార్ ఇంచార్జి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ హనుమాన్ జయంతి ర్యాలీ ప్రశాంత వాతావరణంలో జరిగేలా సెక్టార్ పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ర్యాలీ నిర్వహించే ప్రాంతాల్లో సెక్టార్ ఆఫీసర్లు పర్యటించి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. సున్నిత ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు వుంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు.
అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. సెక్టార్ పోలీసింగ్ ద్వారా నేరాలు అడ్డుకోవడంతో పాటు ఎప్పుడు, ఏక్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలలో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయ సహకారం అందించాలని అన్నారు.
ఆన్‌లైన్ బెట్టింగ్, మోసాలు, లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్థానికులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. విజుబుల్ పోలీసింగ్ అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు పాల్గొన్నారు.



# రైతుని రాజు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

■ **ఎమ్మెల్యే రాందాస్ నాయక్**







**ఏన్కూరు, నవభూమి, ఏప్రిల్ 11:** దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పెద్దపేట వేసి రైతుని రాజు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం ఏన్కూరు, జన్నారం, ఆరికాలపాడు, తిమ్మారావుపేట గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజు చేయడమే ఇందిరమ్మ రాజ్య లక్ష్యమని తెలిపారు. రుణమాఫీ, రైతు భరోసా, వరికి బోనస్, ఇస్తూ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని చెప్పారు. భారతదేశంలో వరి ధాన్యానికి రూ 500 బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని కొనియాడారు. సన్న బియ్యం పంపిణీ తో పేదల ముఖాల్లో చిరునవ్వు చిందిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. అనంతరం ప్రధాన సెంటర్లో జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం వెంకట రామారావు, తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎంపీడీవో సకినాల రమేష్, ఏవో నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు మేడ ధర్మారావు, మండల నాయకులు లాలు నాయక్, బానోత్ రామారావు,చందమామ నరసింహారావు, ఎంగ్రాతి సాయి, పంతగాని నరేష్,మాదినేని లెనిన్, శోభన్ నాయక్, పటాన్ మజీద్ ఖాన్,ప్రభావతి రెడ్డి, లచ్చి రామ్ నాయక్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కట్టా సత్యనారాయణ, మాలోతు నరసింహారావు, , తదితరులు పాల్గొన్నారు

# జాతీయ ఆరోగ్య మిషన్ సేవలు, నిధుల ఉపయోగంపై సమీక్షా సమావేశం

■ **జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి**







**ఖమ్మంనగరం, నవభూమి, ఏప్రిల్ 11:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సీనియర్, జూనియర్ అసిస్టెంట్ లకు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం. ) ద్వారా అందిస్తున్న వైద్యసేవలు, నిధుల (ఫండ్స్) ఉపయోగం పై సమీక్షా సమావేశం నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్ ల పనితీరు మెరుగు పడాలని, మందుల వివరాలు అన్నీ ఈ ఔషధిలో ప్రతిరోజు నమోదు చేయాలని, పి.హెచ్.సి. లో ఉన్నటువంటి మందుల వివరాలు డిస్ప్లే బోర్డు మీద అందరికి అర్థమయ్యే విధంగా రాసిపెట్టాలని, డ్రగ్స్ స్టాక్ రిజిస్టర్ సరిగ్గా మెయింటైన్ చేయాలని తెలిపారు. ఎక్స్పైరీ మందుల వివరాలు చూసి జాగ్రత్తలు పాటించాలని, సేవల వివరాలు అన్ని ఈ.హెచ్.ఐ. ఎం.ఎస్. లో అప్ డేట్ చేయాలనీ, కొత్తగా వచ్చిన ఎం.ఎల్. హెచ్.పి.లకు, డి.ఈ.ఓ.లకు హెచ్.ఐ.ఎం.ఎస్, ఎం.సి.హెచ్.కిట్, ఎఫ్.పి.ఎల్, ఎం.ఐ.ఎస్, ఆరోగ్య మహిళ, అమ్మకోసం, పి.ఎం.ఎస్.ఎం. ఏ, ఈవిన్, యువిన్, ఈ ఔషధి, ఈ సంజీవని, ఐ.ఎం.ఐ, ఎన్.సి.డి, టెలి మానస్, వయో వృద్ధుల ఆరోగ్య రక్షణ, ఐ.డి.ఎస్.పి, ఎన్.ఎల్.ఈ.పి.టి. హబ్ మొదలైన జాతీయ ఆరోగ్య మిషన్ పోర్టల్స్ గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ. డా. సైదులు, ప్రోగ్రాం అధికారులు డా. వెంకటరమణ, డా. రామారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. మోతియా కార్యక్రమాలను క్షుణ్ణంగా సమీక్షించారు. డెమో సుబ్రహ్మణ్యం, ఆఫీస్ సూపరింటెండెంట్లు రాజేందర్, ఉమాదేవి, రమాదేవి, హెల్త్ ఎడుకేటర్ అన్వర్ ఎన్.హెచ్.ఎం.(డి.పి.ఓ) దుర్గ, జైని సీఖా, నర్సయ్య, ఎం.ఎల్.హెచ్.పి. లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# 27న రజతోత్సవ సభను విజయవంతం చేయండి

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజు మాజీ ఎమ్మెల్యే సండ్ర







**కల్లూరు, నవభూమి, ఏప్రిల్ 11:** ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కల్లూరులోని ఓ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు అధ్యక్షతన మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతుందని అన్నారు. 10 లక్షల మందితో జరిగే సభకు గ్రామ గ్రామం నుంచి పార్టీ కార్యకర్తలు రావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇచ్చిన హామీలు లకు కట్టుబడి పని చేయకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. అనంతరం రజతోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు, మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెక్ డ్యాంలో నీట మునిగి వ్యక్తి మృతి



**పాపన్నపేట ప్రతినిధి-నవభూమి-** మండల పరిధిలోని పొడ్చన్ పల్లి గ్రామ శివారులో ఉన్న మంజీరా నది చెక్ డ్యాంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఏఎస్సై సంగన్న కథనం ప్రకారం వివరాలు... గ్రామానికి చెందిన అక్కమోల అనిల్ (22) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గురువారం ఉదయం సమయంలో తన బైక్ పై ఇంటి నుండి బయటకు వెళ్లాడు.రాత్రి అయినా ఇంటికి తిరిగి రాక పోవడంతో కుటుంబీకులు చుట్టూ పక్కల వెతకసాగారు. శుక్రవారం గ్రామ శివారులో ఉన్న చెక్ డ్యాం ఒడ్డునా అటుగా వెళ్లిన స్థానికులకు అనిల్ ద్విచక్ర వాహనం, చెప్పులు కనిపించాయి. స్థానికుల సాయంతో నీటిలో గాలించగా అనిల్ మృతదేహం లభ్యమైంది. పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య తో పాటు ఒక కూతురు ఉంది.

# కూలికి వచ్చి కాటికి వెళ్లాడు

## వలస కూలీల శ్రమదోపిడి

## ఆర్టీసీ బస్సు ఢీకొని వలస కూలి మృతి







**కొత్తగూడెం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** సుజాతనగర్ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో ఛత్తీస్గఢ్ కు చెందిన వలస కూలీ అతని కుమారుని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో పోడియం దినేష్ (39) అక్కడికక్కడ మృతి చెందాడు. అతని వెంట ఉన్న కుమారుడు బీమాకు (6) గాయాలయ్యాయి. దినేష్ మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. శుక్రవారం ఉదయం మృతుడు ధర్మన్న నగర్ నుండి రాఘవాపురంలోని మామిడి తోటలో కూలి పనికి వచ్చిన తన తమ్ముడైన గంగయ్య వద్ద ఉన్న తన కొడుకు అయినా బీమాను తీసుకొని వెళ్లడానికి వచ్చి రోడ్డు దాటుతున్న క్రమంలో ఈ సంఘటన జరిగింది. భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టీ ఎస్ 28 జడ్ 0056) ఖమ్మం నుండి భద్రాచలం వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ శ్రీనివాస రావు పై సుజాత నగర్ ఎస్సై రమాదేవి కేసు నమోదు చెశారు.

**కూలికి వచ్చి కాటికి వెళ్లాడు**

చత్తీస్గడ్, ఒరిస్సా నుండి వలస ఆదివాసీలను ఇక్కడ కూలి పనికి కొందరు దళారులు తీసుకువచ్చి అప్పజెప్తున్నారు.వారికి కనీస రక్షణ కరువైంది.వారు ఎక్కడికి వెళ్లినా నడిచే వెళ్తున్నారు. కనీస సౌకర్యాలు లేకపోవడం విశేషం. వాళ్లు ఇక్కడ వ్యవసాయ పనులకు,మిర్చి కోతకు.ఇటుక బట్టీల్లో పనికి వస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే వలస కూలీలకి శ్రమ దోపిడీకి గురవుతున్నారు. మధ్యలో దళారులు బాగుపడుతున్నారు.

జిల్లాల శాశ్వత నివాసం ఏర్పరచుకొని ఉంటున్న వలస ఆదివాసి కూలీల బాగోగులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో పోలీసులు చూసుకుంటున్నారు. వారికి మౌలిక సదుపాయాలు సోలార్ దీపాలు బట్టలు మందులు, పిల్లలకు పుస్తకాలు ఇవన్నీ పంపిణీ చేస్తున్నారు. మృతి చెందిన దినేష్ కు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నాడు. వాళ్ళు ప్రభుత్వ ఆసుపత్రి తల్లి తో కలిసి నలుగురు పిల్లలు ఏడుస్తున్న దృశ్యం అందరిని కంట తడి పెట్టించింది.వారి శరరం పై సరైన బట్టలు కూడా లేవు. వారి పరిస్థితి దయనీయంగా ఉంది.కాగా చత్తీస్గఢ్రాష్ట్రానికి చెందిన దినేష్ శవాన్ని తీసుకెళ్లడానికి కుటుంబ సభ్యులు వద్ద డబ్బులేవు. నవభూమి ప్రతినిధి సమాచారంతో స్పందించిన పేరు వెల్లడించడానికి ఇష్పడని ఉన్నతాధికారి వారికి పది వేలు నగదు సాయం అందించారు. మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం ములకలపల్లి మండలం ధర్మానగర్లో కు తరలించారు. కాగా గాయపడిన బీమాకు ఆఖరి వరకు కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రిలో వైద్యం అందించలేదు. కనీసం చిన్న ప్లాస్టర్ కూడా వేయలేదు అంటూ పలువురు ప్రశ్నించడంతో ఆఖరిలో ప్రాథమిక చికిత్స చేసి పంపించారు.

# రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణ రవిద్రఖని రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. మంచిర్యాల రైల్వే ఇన్వెస్టిగేషన్ అధికారి సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం రవీంద్రఖని, మంచిర్యాల రైల్వేస్టేషన్ల మధ్య సంఘమిత్ర ఎక్స్ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవడం వలన శరీరం మొత్తం చిద్రమై ముక్కలు ముక్కలై గుర్తుపట్టుటకు వీలు లేకుండా ఉందని తెలిపారు. మృతుడు అందాజా 5’4” ఎత్తు, తెలుపు నిలువుగీతలు గల బ్లాక్ కలర్ పాయింట్, రెడ్ కలర్ డ్రాయర్ ధరించి ఉన్నాడని తెలిపారు.మృతుని వివరాలు తెలియనందున మృతదేహాన్నీ మంచిర్యాల గవర్నమెంట్ ఆసుపత్రిలో మార్చురీ నందు భద్రపరచడమెనదని తెలిపారు. మృతునికి సంబంధించిన ఎవరైనా ఉంటే 8712658596 నెంబర్లకు సంప్రదించాలని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

# గ్రామాల్లో ప్రగతి నిర్వీర్యం

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకే పరిమితమైంది

## బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు





**ఏన్కూరు, నవభూమి, ఏప్రిల్ 11:** గ్రామాల్లో ప్రగతి నిర్వీర్యం అయిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు విమర్శించారు. మండల పరిధిలోని రాజలింగాల గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి శుక్రవారం చలో గ్రామ్ చలో చలో బస్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారంతా గ్రామంలో తిరిగి ప్రజల వద్దకు వెళ్లి కొన్ని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధిష్టానం పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా వాగ్దానాలకి పరిమితమయ్యారన్నారు. గ్రామపంచాయతీ కొచ్చే నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నాయని, గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి అంటే కారణం ప్రధాని నరేంద్ర మోడీ కారణమన్నారు. మనకు వచ్చే ఉచితరేషన్ బియ్యం నుంచి విద్యుత్ బల్బు వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులే అని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నరకుల్ల వెంకటేశ్వర్లు,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు, వి బిక్షం, కొనకంచి సత్యనారయణ,రాజేందర్,బిజెపి సీనియర్ నాయకులు మండదాపు సుబ్బారావు, నాయకులు రే కాసత్యనారాయణ, రుద్రగాని మాదవ్, కంప సాటి అంజన్న, తోడుపు నూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**వీపనగండ్ల ఏప్రిల్ 12 నవభూమి-** జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎం నాయకులు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు సిహెచ్ వెంకటయ్య ,ఆశన్న ,ఈశ్వర్, నాయకులు వెంకటేష్ గౌడ్, నక్క శ్రీనివాసులు , నల్ల పోతుల బాలస్వామి పాల్గొన్నారు

